క్లుప్తంగా

బీజేపీ కార్యకర్తల సమావేశం

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ గ్రామంలో బీజేపీ బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ నాయకుడు అరుణ్ లోయా హాజరై మాట్లాడుతూ పార్టీని ప్రతీ గడపకు తీసుకెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. కుకుడే రాజేశ్వర్, సిరిపురం భీమయ్య, ఘణపురం నగేశ్, భుజంగరావు, కాంతారావు, శోభన్, బాపూజీ, రామన్న, శివరాం, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

దహెగాం: మండల కేంద్రంలోని సీసీరోడ్డు, డ్రెయినేజీల నిర్మాణానికి బుధవారం ఎంపీపీ కంబగౌని సులోచన భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ కింద రూ. 20 లక్షలు మంజూరయ్యాయన్నారు. జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్ హుస్సేన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కెరమెరి: మండలంలోని మోడి గ్రామంలో గల కేజీబీవీలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహి ంచారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎఫ్ఆర్‌వో మజారోద్దీన్ తెలిపారు. 20 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొనగా విజేతలైన యోగితా, వైష్ణవిలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌వో మీనాకుమారి ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వాంకిడి: మండలంలోని ఖిరిడి గ్రామానికి చెందిన వసాకె తిరుపతి అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు శ్యామ్ నాయక్ పరామర్శించారు. వ్యవసాయ పనులకు వెళ్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉన్న యువకుడు మృతిచెందడం కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, తదితరులు ఉన్నారు.

పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ

పెంచికల్‌పేట్: మండలంలోని కొమ్ముగూడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను సర్పంచ్ దుర్గం రాజన్న అందజేశారు. కోఆప్షన్ సభ్యుడు సాజీద్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు రేవతి, అరుణ, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట నిలబెట్టుకోవాలి'

కాగజ్‌నగర్‌రూరల్: కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చినమాట ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కోనప్ప డబ్బులు చెల్లించి మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ ఎస్పీఎం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గోలెం వెంకటేశం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే 30 రోజులకే ఎస్పీఎం నుంచి రూ. 30వేలకు తాను రూ.5వేలు కలిపి చెల్లిస్తానని హామీ ఇచ్చారన్నారు. బీఎంఎస్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటేశ్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఏకేసింగ్, పరిరక్షణ కమిటీ కన్వీనర్ భానుప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఆసిఫాబాద్‌రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కార్మికులు నవీన్, ప్రణీత్, మమత, లత, విజయ, సుగుణ, కమల తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటా చదువుల పంట'

ఆసిఫాబాద్‌రూరల్: ఇంటింటా చదువుల పంట 'హోమ్ లెర్నింగ్' కార్యక్రమం రాష్ట్ర విద్యాశాఖ తిరిగి ప్రారంభించినట్లు ఎస్‌వో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రెబ్బెన: ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సీఎం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ సుజిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, 9న హైదరాబాద్‌లోని డైరెక్టర్ హెల్త్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది రేణుక, మండల్, ఝాన్సీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

వరికి తెగుళ్ల బెడద!

- పట్టి పీడిస్తున్న మొగి పురుగు
- పెరుగుతున్న ఖర్చు
- ఎకరానికి రూ.3వేలు అదనపు వ్యయం
- దిగుబడిపై తీవ్ర ప్రభావం



తెగుళ్ల నివారణకు క్రిమి సంహారక మందు పిచికారీ చేస్తున్న రైతు

రెబ్బెన: వరి పంటకు ఆశిస్తున్న తెగుళ్లు రైతులను కుదేలు చేస్తున్నాయి. తెగుళ్ల నివారణకు రకరకాల క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరి పంటకు ఆశిస్తున్న వరుస తెగుళ్లతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, తెగుళ్లతో తగ్గుతున్న దిగుబడి కారణంగా అన్నదాతలు నష్టాల్లో కూరుకుపోతున్నారు.

ఆందోళనలో అన్నదాతలు

మండలంలో అంతంత మాత్రంగా ఉండే సాగు నీటి వనరులతో రైతులు అతికష్టం మీద వరిసాగు చేపడుతున్నారు. ఈసారి వానాకాలంలో మండలంలో 6160 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. ఆలస్యంగా కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటల కింద సైతం ఈసారి వరిని సాగు చేశారు. బోరు బావులు, మోటార్ల కింద ముందస్తుగా సాగు చేసిన వరి పంటలు ప్రస్తుతం పొట్ట దశలో ఉండగా చెరువులు, కుంటల కింద ఆలస్యంగా మొదలైన వరి పంటలు మరికొన్ని రోజుల్లో పొట్ట దశకు చేరుకోనున్నాయి. వాతావరణ పరిస్థితులు, ఆలస్యంగా వరినాట్లు వేయడం వంటి కారణాలతో సాధారణంగా వరిలో అగ్గి తెగులు, కాటుక తెగులు, మొగిపురుగు, ఆకు ఎండు తెగులు వంటివి సోకుతాయి. వరి నాట్లు వేసిన కొద్ది రోజులకే పంటలకు అగ్గి తెగులు ఆశించడంతో పంటలు ఎర్రబారిపోయాయి. దీంతో రైతులు క్రిమిసంహారక మందులు పిచికారీ చేశారు. ప్రస్తుతం వరి పంటలకు మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. వరుస తెగుళ్ల బారిన పడుతుండటంతో వాటి ప్రభావం దిగుబడిపై చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.

పెరుగుతున్న పెట్టుబడి వ్యయం

ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పంటల సాగుతో పోల్చితే వరి పంటల సాగులో పెట్టుబడులు ఎక్కువ, లాభాలు తక్కువ అన్నట్లు మారింది. పెరిగిన కూలీల రేట్లు, ఎరువులు ధరలకు తోడు తెగుళ్ల నివారణకు క్రిమి సంహారక మందుల పిచికారీతో పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేందుకు ఒక్కో కూలీ రోజుకు రూ. 600 వరకు తీసుకుంటున్నారు. కూలీలు కొరతగా ఉన్న సమయంలో అధికంగా కూలీ చెల్లించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. వరుసగా సోకుతున్న తెగుళ్లను నివారించేందుకు పిచికారీ చేసే క్రిమి సంహారక మందులు రైతులకు తలకు మించిన భారంగా మారుతున్నాయి. ఎన్ని మందులు పిచికారీ చేసినా తెగుళ్లు, పురుగు అదుపులోకి రాకపోవటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెగుళ్లతో మందుల పిచికారీ కోసం రైతులు ఒక్కో ఎకరానికి సుమారు రూ.2వేల నుంచి రూ.3 వేల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

ఉధృతంగా మొగి పురుగు

మండలంలో సాగవుతున్న వరి పంటలో ప్రస్తుతం మొగి పురుగు కనిపిస్తోంది. ప్రారంభ దశలోనే పురుగు మందులు పిచికారీ చేస్తే పంటలకు ఎలాంటి ప్రమాదం ఉండదు. పంట పొట్ట దశలో మొగి పురుగు వరి మొగిని కత్తిరించడంతో వరి కంకులు తెల్లగా మారి తాలు పెరుగుతుంది. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలి.

– శివ, ఏఈవో, నంబాల క్లస్టర్

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప

దహెగాం: ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని ఎమ్మెల్యే కోనప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇటీవల రూ. 60లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న చీరలను స్థానిక రైతువేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లు నెరవేర్చాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ సులోచన, జెడ్పీటీసీ రామారావు, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, పీఆర్ ఈఈ రామ్మోహన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేందర్, ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, నాయకులు సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి

- ఎంపీపీ పెందోర్ మోతిరాం
- ముగిసిన మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ పెందోర్ మోతిరాం

కెరమెరి: అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. పీహెచ్‌సీకి రెగ్యూలర్ వైద్యాధికారిని నియమించాలని, కెరమెరి నుంచి జివితికి బస్సు నడపాలని, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులను నియమించాలని సమావేశంతో తీర్మానం చేశారు.

అధికారుల నివేదికలు

ఉపాధిహామీ పథకంలో గతేడాది 850 పనులు చేశామని, రూ. 5 కోట్లు ఖర్చు చేశామని ఈజీఎస్ ఏపీవో మల్లయ్య తెలిపారు. ఐకేపీ ఏపీఎం జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 183 సంఘాలకు రూ.5.86 కోట్లు రుణాలు అందించామన్నారు. అనార్‌పల్లి పెద్దవాగులో పైపులు పగిలిపోవడం వల్ల కరంజివాడ, అంతాపూర్, పరంధోళి, బోరిలాల్‌గూడ, తుమ్మగూడ గ్రామ పంచాయతీలకు మిషన్ భగీరథ నీరు అందడం లేదని సభ్యులు తెలుపగా త్వరలో కొత్త పైపులు వేసి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని నీటి పారుదల శాఖ ఏఈ విశ్వేశ్వరరావు అన్నారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఫార్మసిస్ట్ ఖలీల్ హుస్సేనీ తెలిపారు. డిసెంబర్ 23 వరకు రేషన్ కోసం ఈకేవైసీ చేసుకోవాలని తహసీల్దార్ కార్యాలయ అధికారి సేవంతా పేర్కొన్నారు. ఎంపీడీవో మహేందర్, ఏవో గోపికాంత్, ఐటీడీఏ ఏఈ నజిమోద్దిన్, పీఆర్‌ఏఈ స్టీవెన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కుమారి, లత, ఎమ్మార్సీ ఎంఐఎస్ అశ్విని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలి



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ

రెబ్బెన: గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్యలు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ కుమార్, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు జహురోద్దీన్, సర్పంచులు సోమశేఖర్, పోచమల్లు, ఆహల్యాదేవి, శాంత తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కోనప్ప అన్నారు. బుధవారం మండలంలోని బాలాజీ అనుకోడ రైతువేదికలో నిర్వహించిన క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండంలోని చింతలమానెపల్లి, రుద్రాపూర్ తదితర గ్రామాలలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, నాయకులు టోంబ్రె శ్రీనివాస్, సర్పంచులు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ దుర్పతబాయి, వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాంలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల వారీగా క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు.31 గ్రామ పంచాయతీల్లో 3కిట్ల చొప్పున 94 కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఐకేపీ జగదీశ్వర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

తిర్యాణి: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి అన్నారు. మండలంలోని క్రీడా ప్రాంగణాలకు మంజూరైన క్రీడా వస్తువులను బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. అనంతరం పలువురు మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ హన్మండ్ల జగదీశ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్‌రావు తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: గ్రామపంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడాకిట్లను జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు పంపిణీ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లకు కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ శంకర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాబా పాల్గొన్నారు.

జైనూర్: క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తుందని జిల్లా చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. బుధవారం బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జామిని ఎంపీటీసీ లటపటే మాధవ్‌ను పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, ఎంపీపీ కుమ్ర తిరుమల, వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, సహకార సంఘం చైర్మన్ హన్నుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మండలంలోని బారేగుడా గ్రామంలో యువకులకు క్రీడా సామగ్రి అందజేశారు. అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీను, జెడ్పీటీసీ పుష్పలత, మండల కోఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్: తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం మండలంలోని బరేగుడా, పోతేపల్లి, కాటేపల్లి, ముంజంపల్లి గ్రామ క్రీడాకారులకు అందజేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిడాం సకారాం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ డోకె వెంకన్న పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని రైతువేదికలో మహిళలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. జెడ్పీటీసీ సముద్రాల సరిత, ఏఎంసీ చైర్మన్ కాసం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, సర్పంచులు జాజిమొగ్గ శ్రీనివాస్, దుర్గం రాజన్న, పాలె సుధాకర్, నాయకులు బిట్టి శ్రీనివాస్, చౌదరి శ్రీనివాస్, సముద్రాల రాజన్న, మహిళలు పాల్గొన్నారు.

కౌటాల: రాష్ట్రంలోని ఆడపడుచులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు మండలంలోని తలోడి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మహిళలకు ఆయన బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, జెడ్పీటీసీ సభ్యులు అనూష, ఎంపీడీవో నస్రుల్లాఖాన్, ఏపీఎం వెంకటరమణ, ఎంపీవో మౌనిక, సర్పంచులు మౌనిశ్, శంకరమ్మ, కోఆప్షన్ సభ్యులు అజ్మత్, ఎంపీటీసీ శిరిష, పార్టీ మండలాధ్యక్షులు ఆదే వసంత్‌రావు, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు రవీందర్‌గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు శైలజాగౌడ్, మధుకర్, హన్మంతు, సంతోష్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: ఆడపడుచుల మోములో ఆనందం చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తుందని ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సాంగ్వి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు. ఎంపీడీవో మహేందర్, ఐకేపీ ఏపీఎం జగదీశ్వర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో నిర్వహించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనప్ప పాల్గొని మాట్లాడారు. స్థానిక లక్ష్మీనారాయణ కల్యాణ మండపం అభివృద్ధి పనులు, నిర్వహణ కోసం రూ. 50లక్షల నిధులు మంజూరు చేశారు. కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ సువర్ణ, సర్పంచ్ తఫీమా పర్వీన్, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ముండె విమలబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్‌లు బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఏపీఎం మహేశ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, ఎంపీటీసీ మారుతి తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్‌లు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. వారు మాట్లాడుతూ మండలానికి 11,039 బతుకమ్మ చీరలను ప్రభుత్వం అందించిందన్నారు. వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, సర్పంచులు సోమశేఖర్, అహల్యాదేవి, పోచమల్లు, వడై శాంత, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు జహురోద్దీన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అంజద్ పాషా, ఏపీఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారీతనంతో ఉండాలి



మాట్లాడుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్: అధికారులు జవాబుదారీతనంతో ఉండాలని జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ హాల్‌లో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల సమావేశాలకు అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలన్నారు. సమావేశాలకు హాజరు కాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో సత్యనారాయణగౌడ్‌ను ఆదేశించారు. ఫారెస్టు అధికారులు రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. వ్యవసాయ పనిముట్ల కోసం, శుభకార్యాలకు కలప తీసుకొచ్చే రైతులను అధికారులు అనుమతించాలని కోరారు. ఇతర శాఖలకు చెందిన అధికారులు అభివృద్ధి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీపీ శంకర్, జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు సిద్దిక్, ఎంపీవో గౌరీశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కోర్ కమిటీ సమావేశం

కాగజ్‌నగర్‌రూరల్: సీఎం కేసీఆర్ కపట నాటకాలను నరేంద్రమోడి బయటపెట్టారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నిర్వహించిన జిల్లా కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు, కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, కొట్నాక విజయ్, నాయకులు మురళీధర్, కిరణ్, అరుణ్‌లోయా, వీరభద్రచారి, ఇందూరి వెంకటేశం, జగన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఓట్ల కోసమే మరో కొత్త డ్రామా

కాగజ్‌నగర్‌రూరల్: ఎస్పీఎం కాంట్రాక్టు కార్మికులను మభ్యపెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే మరో కొత్త డ్రామాకు తెరలేపారని ఎస్పీఎం మాజీ జనరల్ సెక్రటరీ, బీఎస్పీ నాయకుడు షబ్బీర్‌హుస్సేన్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కార్మికులను మభ్యపెడుతూ ఓట్లను దండుకుంటున్నారని ఆరోపించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎల్కపల్లిశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ రాజన్న, కోఆప్షన్ సభ్యుడు సాజీద్, ఫీల్డ్ అధికారి గోపి కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై బుధవారం మండలంలోని కొత్తసారసాల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత బృందం సభ్యులు బ్యాంకు పథకాలపై అవగాహన కల్పించారు. మేనేజర్ సాయి చరణ్, ప్రవీణ్‌కుమార్, నాయకులు అశోక్, పాల్గొన్నారు.

ఓటరు జాబితా విడుదల

కౌటాల: మండల ఓటర్ లిస్ట్ తుది జాబితాను బుధవారం కౌటాల తహసీల్దార్ కిరణ్‌కుమార్ విడుదల చేశారు. తుది జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రదర్శించారు. మండలంలో మొత్తం 26,466 మంది ఓట్లు ఉన్నాయని, ఇందులో 13,452 మంది పురుషులు, 13,013 మంది స్త్రీ ఓటర్లు, ఒక్క థర్డ్ జెండర్ ఓట్లు ఉన్నాయన్నారు.

'మాలీలను మోసం చేసిన ప్రభుత్వం'

కౌటాల: మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదే నాందేవ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని మాలీ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. మాలీల సమస్యల పరిష్కారానికి మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావును సిర్పూర్ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. సంఘం నాయకులు నగేష్, ముక్తేశ్వర్, శ్రీకాంత్, శంకర్, రాము పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కౌటాల: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మధుకర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రన్ ఫర్ కంట్రీ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ బాలకిషన్, అధ్యాపకులు రాము, అశోక్, రాజాం, శ్రీనివాస్ నాయక్, మోతిలాల్ నాయక్, రజిత, సమత, తస్లీ మున్నిసా బేగం పాల్గొన్నారు.

నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్: అటవీ నర్సరీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులతో కలిసి జిల్లా కేంద్రంలో తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అటవీ నర్సరీ కార్మికులు సుధాకర్, యశోద, ప్రమీల, భాగ్యలక్ష్మి, నజీరా ఉన్నారు.

సిర్పూర్(టి): జిల్లాలో ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించా లని తెలంగాణ నర్సరీ ఫారెస్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌లతో కలిసి ఏఐటీయూసీ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కా ర్యాలయంలో తహసీల్దార్ లలితకు వినతిపత్రం అ oదజేశారు. రాజేశ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌ను పునఃసమీక్షించాలి

ఆసిఫాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన ఐఆర్‌ను పునఃసమీక్షించాలని కోరుతూ పీఆర్సీ టీఎస్‌జీవో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌ను హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగాల రాజశేఖర్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌తో కలిసి వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

కెరమెరి: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు కేవలం 5శాతం ఐఆర్ ప్రకటించడాన్ని నిరసిస్తూ బుధవా రం మండలంలోని హట్టి ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హెచ్‌ఎం ప్రేందా స్, ఉపాధ్యాయులు గన్ను, కిషన్, లక్ష్మణ్, దేవ్‌రావ్, పంచపుల, సంతోష్, చరణ్, నాగోరావు, రాజ్‌కుమార్, భూమేశ్, గంగారాం, రామేశ్వర్, తదితరులు ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

వాంకిడి: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన మెడికల్ కళాశాలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని పద్మశాలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహ్మద్ రహీముద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు వెంకటేషం, బంక రోహిదాస్, నాగుల మహేశ్, పెంటయ్య, యవజన సంఘం నాయకులు సతీశ్, సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, చిప్పసాయి, ఎంగలి రాకేశ్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఆసిఫాబాద్‌రూరల్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సే వాపథకం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి కళాశాల పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రిన్సిపాల్ రాందాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిని కలిసిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కుస్రం నీలాదేవిని బుధవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ పరిశ్రమల శాఖ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆశ కార్యకర్తల భిక్షాటన

దహెగాం: డిమాండ్లను నెరవేర్చాలని ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 10వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శోభ, సులభ, పుష్ప, మమత, సంగీత, శోభారాణి, అనసూర్య, సుజాత, వనిత, రజిత, విమల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు బుధవారం భిక్షాటన నిర్వహించారు. సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షురాలు అనురాధ, ప్రధాన కార్యదర్శి ప్రమీల, నాయకులు అంజమ్మ, హంస, లక్ష్మి, అర్చణ, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: ఆశ వర్కర్లు బుధవారం పార్లు దండాలు పెట్టి నిరసన తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ధర్నా 10వ రోజుకు చేరుకుంది. అరుణ, భారతి, సావిత్రి, దుర్పత, నీలాబాయి, లక్ష్మి, లలిత, సరోజా ఉన్నారు.

కౌటాల: మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు బుధవారం నిరవధిక సమ్మెలో భాగంగా భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు లక్ష్మి, కాంత, సుజాత, నిర్మల, విజయ, తదితరులు పాల్గొన్నారు.